# మనం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల,
నారాయణ పేట, వనపర్తి



మంగళవారం । 31 । మార్చి । 2026 పేజీలు: 11


## ఉదండాపూర్ నిర్వాసితులకు
# మరో రూ.150 కోట్లు




ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద విడుదల చేసిన ప్రభుత్వం

రూ.400 కోట్లకు చేరిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధుల చెల్లింపు మొత్తం

సీఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, భట్టికి ధన్యవాదాలు తెలిపిన అనిరుధ్ రెడ్డి

మిగిలిన మొత్తాన్నీ ఏప్రిల్‌లో తీసుకురావడానికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే

జడ్చర్ల, మిడ్జిల్ మార్చి 30( మనం ప్రతినిధి) ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ప్రభుత్వం మరో రూ.150 కోట్లను విడుదల చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. దీంతో ఇప్పటి వరకూ ఉదండాపూర్ నిర్వాసితులకు ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద విడుదల చేసిన మొత్తం రూ.400 కోట్లకు చేరిందని తెలిపారు. ఉదండాపూర్ నిర్వాసితులకు చెల్లించాల్సిన మిగిలిన బకాయి మొత్తాన్ని ఏప్రిల్ నెలలో ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లోని జలసౌధ లో ఈనెల 8న పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పై జరిగిన అధికారిక సమీక్షా సమావేశం లో ఉదండాపూర్ నిర్వాసితులకు చెల్లించాల్సిన బకాయిల విషయం గురించి చర్చించిన విషయాన్ని సోమవారం మీడియాకు -మిగతా 2లో



## భారీ షాట్లతో ఎమ్మెల్యే మేఘారెడ్డి జట్టు ఘనవిజయం

-సీఎం చేతుల మీదుగా కప్ అందుకున్న టీం సభ్యులు.

2

## జనగణను సమర్థవంతంగా
# నిర్వర్తించి తీరాలి

- క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులను సమర్థంగా నిర్వర్తించండి....
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...

2





## మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులు చైతన్యం కావాలి

2

జిల్లా యంత్రాంగం భారీ అవగాహన యజ్ఞం

సురక్షిత యువత - శక్తివంతమైన రాష్ట్రం,డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం

చెడును దూరం పెట్టి మంచిని అలవాటు చేసుకోండి - విద్యార్థులకు సందేశం

జిల్లా కలెక్టర్, ఎస్.పి ల నేతృత్వంలో 2000 మంది విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన యజ్ఞం



# భారీ షాట్లతో ఎమ్మెల్యే మేఘారెడ్డి జట్టు ఘనవిజయం

**-సీఎం చేతుల మీదుగా కప్ అందుకున్న టీం సభ్యులు.**

వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) హైదరాబాద్ నాంపల్లి స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి భారీ షాట్లు కొట్టి తన జట్టును విజయపథంలో ముందుకు తీసుకెళ్లారు. నిత్యం ఎంతో పని ఒత్తిడితో ఉండే ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు దేహదారుఢ్యం, ఆరోగ్యం, ఏకాగ్రత పెంచేందుకు రెండు రోజులపాటు అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, షార్ట్ పుట్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి క్రికెట్ టీం కు సారథ్యం వహించి భారీ షాట్లతో విజయం సాధించడంతో సీఎం రేవంత్ రెడ్డి అభినందిస్తూ మేఘారెడ్డి టీం సభ్యులకు తన స్వహస్తాలతో కప్ అందజేశారు. క్రీడలలో తనదైన శైలిని ప్రదర్శించి క్రీడా ప్రతిభను కనబరిచిన ఎమ్మెల్యే మేఘారెడ్డిని పలువురు ప్రశంసించారు.

# ఉదండాపూర్ నిర్వాసితులకు మరో రూ.150 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో భాగంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని రూ.18 లక్షలకు పెంచడం, ఈ కారణంగా నిర్వాసితులకు అదనంగా రూ.146 కోట్ల రూపాయల మొత్తాన్ని చెల్లించడానికి ప్రభుత్వం గతంలోనే అంగీకరించిందని, పెంచిన ఈ పరిహారం తో కలిసి ప్రస్తుతం ఉదండాపూర్ నిర్వాసితులకు ఇంకా రూ.338 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో నిర్వాసితులకు అందజేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ కూడా ఇచ్చారని తెలిపారు. రెండు నెలల్లోపుగా ఉదండాపూర్ నిర్వాసితులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగానే మార్చి నెలలో విడుదల చేయాల్సిన రూ.150 కోట్లను ప్రస్తుతం విడుదల చేసిందని వెల్లడించారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన మిగిలిన బకాయి మొత్తాన్ని కూడా ఏప్రిల్ నెలలో తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంగా




ప్రస్తుతం ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.150 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్కలకు అనిరుధ్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్క రుపాయి కూడా చెల్లించకుండా నిర్వాసితులను రోడ్లపాలు చేసారని విమర్శించారు. రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన ఏడాది కాలంలోనే ఇప్పటి వరకూ రూ.250 కోట్లను విడుదల చేసారని, ప్రస్తుతం విడుదల చేసిన రూ.150 కోట్లతో కలిపి ఈ మొత్తం ఇప్పుడు రూ.400 కోట్లకు చేరిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఉదండాపూర్ నిర్వాసితులలో మరింత ఎక్కువ పరిహారాన్ని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్ళడం జరిగిందని వారితో కూడా మాట్లాడి వారికి రావాల్సిన పరిహారాన్ని కూడా అందరితో పాటు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఇది వరకే మంత్రి ఉత్తమ్ ను కోరామని తెలిపారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రావాల్సిన బకాయిలను పూర్తిగా ఇప్పించడంతో పాటుగా గతంలో మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు వారికి కేటాయించిన ప్లాట్లను రిజిస్టర్ చేసి ఇవ్వడం జరిగిందని అదే విధంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఇస్తున్న ప్లాట్లను కూడా రిజిస్టర్ చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. ఈ విషయం గురించి ఇదివరకే జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడానని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులు చైతన్యం కావాలి

**జిల్లా యంత్రాంగం భారీ అవగాహన యజ్ఞం**
**సురక్షిత యువత - శక్తివంతమైన రాష్ట్రం,డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం**
**చెడును దూరం పెట్టి మంచిని అలవాటు చేసుకోండి - విద్యార్థులకు సందేశం**
**జిల్లా కలెక్టర్, ఎస్.పి ల నేతృత్వంలో 2000 మంది విద్యార్థులకు డ్రగ్స్పై అవగాహన యజ్ఞంల**



మహబూబ్ నగర్, 30మార్చి, (మనం ప్రతినిధి ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం సోమవారం బృందావన్ గార్డెన్ లో మహబూబ్ నగర్ రూరల్, పోలీసు స్టేషన్ పరిధి మహబూబ్నగర్ పట్టణంలోని విద్యార్థుల భద్రత దృష్ట్యా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి డి.జానకి ఆధ్వర్యంలో సుమారు 2000 మంది విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకర వ్యసనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటూ, ప్రత్యేకంగా ఫోర్స్ బృందాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యం పెంచుకోవడం, మంచి స్నేహితులతో కలసి క్రీడలు మరియు సానుకూల కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి మార్పు సాధిస్తే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు.



జిల్లా ఎస్.పి.డి జానకి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ వ్యసనానికి లోనైతే వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం రెండూ దెబ్బతింటాయని హెచ్చరించారు.ఒకవేళ ఎవరైనా ఈ అలవాటుకు గురైతే, భయపడకుండా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించి బయటపడాలని సూచించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు, మాదకద్రవ్యాలు అమ్మిన వాడిన , రవాణా చేసిన వారిపై చట్టరీత్యా శిక్షలు తీసుకోబడును అలాగే వీరికి ప్రభుత్వం తరపున రావలసిన ఎలాంటి రాయితీలు కూడా రావని తెలిపారు. ఫోర్స్ అదనపు ఎస్.పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయ విధానాలు , వాటి వెనుక ఉన్న నెట్వర్క్ గురించి వివరించారు. ఈ సందర్భంగా పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై పోస్టర్లను విడుదల చేశారు, విద్యార్థులందరితో మాదక ద్రవ్యాలు వాడమని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు క్రీడా సామాగ్రిని జిల్లా ఎస్పీ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, అదనపు ఎస్పీ రత్నం, జిల్లా వెల్ఫేర్ అధికారి జరీనా,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె కృష్ణ, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సి డబ్ల్యూసి చైర్మన్ నయా ముద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనగణను సమర్ధవంతంగా నిర్వర్తించి తీరాలి

**- క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులను సమర్ధంగా నిర్వర్తించండి....**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**



ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించే జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

**సోమవారం జనగణన 2027 ఫేస్ - 1 గృహాల జాబితా, గృహ గణన**

(హెచ్ ఎల్ ఓ) నిర్వహణలో భాగంగా, సెన్సెస్ ఫీల్ ట్రేన్నర్స్ కు హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు ఫీల్ ట్రైనర్లకు డిజిటల్ శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి, జిల్లాల కలెక్టర్లు తో శిక్షణ కార్యక్రమాలో, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరము నుంచి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ......, నాగర్ కర్నూల్ జిల్లాలో జనగణన నాణ్యత క్షేత్రస్థాయి కార్యకర్తలపైనే ఆధారపడి ఉంటుందని వారికి సమర్ధవంతంగా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఫీల్ శిక్షణ టీమ్లను కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే బాధ్యత వారిపైనే ఉంటుంది కాబట్టి, శిక్షణా మాడ్యూల్సు సమర్ధవంతంగా అర్థం చేసుకోవాలన్నారు. జనాభా గణన ప్రక్రియ సమయంలో వారు సజావైన సమన్వయాన్ని కూడా పాటించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 20 మండలాల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్, అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించేలా శిక్షణ తరగతులను అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి కాలనీ, , అపార్ట్మెంట్లు, చిన్నచిన్న వీధి ప్రాంతాల్లో నివసించే ప్రతి ఇంటిని ఇంటిలోని ప్రతి ఒకరి జనగణన విధిగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఏ ఒక్క ప్రాంతం, ఏ ఒక్కరినీ కూడా వదలకుండా, డూప్లికేషన్ లేకుండా వంద శాతం కచ్చితత్వంతో పూర్తి చేయడమే తమ లక్ష్యంతో జనగణన చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మారుమూల గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలు హ్యాబిటేషన్లు, గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాలు, జిల్లా స్థాయి వరకు జనగణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వర్తించేలా కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమౌలో డిజిటల్ విధానం సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని సుజాత, మాస్టర్ ట్రైనర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అణచివేతతో కాదు..
# అభివృద్ధితోనే ముందుకెళ్దాం..

- నాడు దివాలా..నేడు అభివృద్ధిలో ముందడుగు...
- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డా మల్లు రవి....



ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి సోమవారం లోక్ భలో మాట్లాడుతూ... దేశంలో, ముఖ్యంగా తన నియోజకవర్గ పరిధిలోని నక్సలిజం తీవ్రవాద అంశంపై కీలక ప్రసంగం చేశారు. నక్సలిజం సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ, అది పూర్తిగా నిర్మూలించబడలేదని, మళ్లీ పునరుద్ధరణ కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. తీవ్రవాదం కేవలం తుపాకులతో, బలప్రయో గాలతో అణిచివేలేమన్నారు. సామాజిక ఆర్థిక అసమాన తలను తొలగించడం ద్వారానే దీనికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ మల్లు రవి అభిప్రాయా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ సాక్షిగా సంపూర్ణంగా ఆయన సభా పతి దృష్టికి తీసుకెళ్లారు. వెనుకబాటు తనం పేదరికం నక్సలిజం వైపు యువతను ఆకర్షిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయం అభివృద్ధి సమర్ధవంతమైన పరి పాలన ద్వారానే నక్సలిజన్ని పూర్తిగా నిర్మూలించగలమని పేర్కొన్నారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాల్లో నాగర్ కర్నూల్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు యువతకు ఉపాధి కల్పించడానికి అవకాశాలు విరివిగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు నిధులు కేటాయించాలని ఎంపీ కోరారు. నక్సలిజం తగ్గిన మాట వాస్తవమే అయినా, మళ్లీ తలెత్తకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరగాలని ఎంపీ మల్లు రవి పార్లమెంట్లో ప్రస్తావించారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి వలసల నివారణ సాధ్యమవుతుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి వల్ల పార్లమెంట్ నియోజకవర్గ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. సరైన ప్రణాళికలో పెట్టుబడుల ఆకర్షణ ద్వారా నాగర్ కర్నూల్ నియోజకవర్గ పారిశ్రామికంగా వెనుకబాటతనొ నుండి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందనడంలో సందేహం లేదన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం వ్యవసాయ రంగంలో ముందున్నప్పటికీ పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.,ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్ గా మార్చాలని బలమైన ఆకాంక్షతో ముందుకు సాగుతున్నారని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వనరులను ఆధారంగా చేసుకుని చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఎమ్మెస్ ఎం ఇ ఎస్, ప్రోత్సహించడంపై దృష్టి సారించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ద్వారా రైతులకు స్థానిక యువతకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఉపాధి మౌలిక సదుపాయాల కల్పన ద్వారానే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని డా మల్లు రవి పార్లమెంటులో బలంగా వినిపించారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అదే విధంగా అడుగులు ముందుకేస్తున్నామని తెలిపారు.



## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్

చారకొండ,మార్చి30(మనం న్యూస్): మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సర్పంచ్ అశోక్ రాథోడ్ అన్నారు.సోమవారం మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్లపల్లి గ్రామంలో మహిళ స్వయం సహాయక సంఘాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి భవనం మంజూరు కావడంతో,దొడ్లపల్లిలో సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్,ఉప సర్పంచ్ వెంకేశ్వరం మధు ల ఆధ్వర్యంలో మహిళా శక్తి భవనానికి స్లాబ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ భవనం అందుబాటులోకి రావడం పట్ల స్థానిక మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని,గ్రామంలోని మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి,శిక్షణ తరగతులు,పొదుపు సంఘాల కార్యకలాపాలు సాగించడానికి ఇప్పటి వరకు సరైన వసతి లేక ఇబ్బందులు పడేవారు.ఇప్పుడు ఈ నూతన భవనం స్లాబ్ కావడంతో మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహిళలు సమావేశం నిర్వహించుకోవచ్చని వారు అన్నారు.కార్యక్రమంలోవార్డు సభ్యులు భాష,నరేష్,మాజీ వార్డు సభ్యులు మాధవ రెడ్డి, గ్రామస్తులు అల్లాజీ,దిలీప్,వెంకటేష్,నిరంజన్, మున్న తదితరులు పాల్గొన్నారు.

## రాగి వేణు మృతి పట్ల రావుల తీవ్ర దిగ్భ్రాంతి

వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) ప్రతి కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన నా ఆత్మీయుడు, అన్నిటికీ మించి నన్ను అన్నలా భావించే నా సొంత తమ్ముడితో సమానమైన వ్యక్తి రాగి వేణును కోల్పోవడం వర్ణించలేని లోటని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాయి గడ్డలో గల తన నివాసంలో బాత్రూంలో జారిపడి తీవ్ర గాయాలై మృతి చెందిన రాగి వేణు మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాగి వేణు మృతి నా వ్యక్తిగత జీవితంలోను, రాజకీయంగాను తీరని లోటు అంటూ ఫేస్ బుక్ వేదికగా ఆయన విచారం వ్యక్తం చేశారు. తనను రాజకీయ నేతగా కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో ఇష్టపడే వేణు తన మొదటి సంతానం పెద్ద కుమారుడి పేరు చంద్రశేఖర్ గా నామకరణం చేసి తన అభిమానం చాటుకున్నారని ఆవేదన చెందారు. వేణు కుమారుడు చంద్రశేఖర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి అతడిని, ఆయన తల్లి లక్ష్మీని ఓదార్చారు. వేణు కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని సూచించారు. నిస్వార్ధంగా పనిచేసిన ఆయన పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా కూడా ఆర్థించారు.



## వర్షం బీభత్సానికి ఇంటి పైకప్పు పడిపోయింది

చారకొండ,మార్చి30(మనం న్యూస్): జూపల్లి గ్రామంలో సోమవారం కురిసిన వర్షం బీభత్సానికి వరికుప్పల కృష్ణయ్య ఇల్లు పై కప్పు పడిపోవడం జరిగింది.అనారోగ్య పరిస్థితులతో ఇబ్బందుల్లో ఉన్న వాళ్లకి ఈ సమస్య మారిందని.ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించాలని కోరారు.



## ఆత్మీయుడికి అశ్రునివాళులు

-రాగి వేణు మృతి కలచివేసింది.
-ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) రాగి వేణు ఓ రాజకీయ నాయకుడిగానే కాకుండా ఆత్మీయుడిని కోల్పోయానని ఎమ్మెల్యే మేఘారెడ్డి విచారం వ్యక్తం చేశారు. సోమవారం తన నివాసంలో ప్రమాదవశాత్తు బాత్రూంలో జారిపడి మృతి చెందిన రాగి వేణు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులపాటు ఎల్బీ స్టేడియంలో క్రీడలు నిర్వహించడంతో ఆయన క్రీడా పోటీలలో ఉన్నప్పటికీ రాగి వేణు మృతిపై సన్నిహితులతో ఆరా తీసి విచారం వ్యక్తం చేశారు. పోలీసులు, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి త్వరితగతిన శవపరీక్ష చేసి బాధితులకు పార్థివ దేహం అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగారెడ్డికి రాగి వేణు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాగి వేణు మృతి బాధాకరం

-బాల్య మిత్రులు వాకిటి శ్రీధర్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, కె. లక్ష్మీనారాయణ, చుక్క రాజు, ఉమేష్.

వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీకి చెందిన బాల్యమిత్రుడు రాగి వేణు మృతి చెందడం చాలా బాధాకరమని బాల్య మిత్రులు బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ లు కాగితాల లక్ష్మీనారాయణ, చుక్క రాజు, కానిస్టేబుల్ ఉమేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రాగి వేణు తన నివాసంలోని బాత్రూంలో జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయన కుటుంబ సభ్యులు జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేస్తుండగానే మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు వాకిటి శ్రీధర్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, మాజీ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, చుక్క రాజు, కానిస్టేబుల్ ఉమేష్ లు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని రాగి వేణు మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. రాగి వేణు సతీమణి లక్ష్మి, కుమారుడు అక్షయ్ కుమార్ లను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.



# జనగణన-2027కు సన్నద్ధం

**హౌజ్ లిస్టింగ్ బ్లాక్ల గుర్తింపు వేగవంతం.**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**




వనపర్తి, మార్చి 30 (మనం న్యూస్) : జనగణన-2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో హౌజ్ లిస్టింగ్ బ్లాక్ల గుర్తింపు, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గృహ సముదాయాల (హౌజ్ లిస్టింగ్ బ్లాక్లు) వివరాలను సి.యం.యం.ఎస్ (సెన్సస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన నిర్వహణపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

మే 11 నుంచి ప్రారంభమయ్యే జనగణనకు ప్రతి జిల్లాలో అవసరమైన సంఖ్యకు 10 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను ముందుగానే గుర్తించి నియమించుకోవాలని డైరెక్టర్ సూచించారు. నియామక వివరాలను కూడా సి.యం.యం.ఎస్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు.

హౌజ్ లిస్టింగ్ బ్లాక్లను జనాభా ఆధారంగా రెవెన్యూ గ్రామాలు, పంచాయతీలు, వార్డుల వారీగా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, ఇళ్లను పరిశీలించి మాత్రమే బ్లాక్లను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ఒకో బ్లాక్లో 700 నుంచి 850 మందికి మించకుండా జనాభా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సరిగా పరిశీలించకుండా బ్లాక్లు రూపొందిస్తే కొంతమంది గృహాలు నమోదు కాకపోవడం లేదా అసమాన జనాభా పంపిణీ జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, జిల్లాలో నిబంధనల ప్రకారం హౌజ్ లిస్టింగ్ బ్లాక్లను సిద్ధం చేస్తామని, అవసరమైన మేరకు అదనపు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ ఖీమ్యా నాయక్, సి.పి.ఓ హరికృష్ణ, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.



## శరవేగంగా మల్లేశ్వరం ఐ ల్యాండ్‌లో కాటేజ్‌ల నిర్మాణం

**47.44 కోట్ల రూపాయలతో 30 కాటేజ్‌ల నిర్మాణం.**

**పనులను పరిశీలించిన జిల్లా పర్యాటక శాఖ కల్వరాల నరసింహ**

కొల్లాపూర్ మార్చి 30 (మనం న్యూస్): పెంట్లవెల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం ఐ ల్యాండ్ లో 'ఎస్ ఏ ఎస్ సి ఐ' ( స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) స్కీం ద్వారా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో 47.44 కోట్ల రూపాయల నిధులతో 30 కాటేజ్ ల నిర్మాణానికి సంబదించిన పనులను నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పర్యవేక్షించారు.


కాటేజ్ ల నిర్మాణం పనులు డిసెంబర్ చివరి నాటికీ పూర్తి అయి 2027 సంవత్సరం నుంచి పర్యాటకులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని మల్లేశ్వరం ఐ ల్యాండ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారబోతుందని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తెలియజేసారు. 'ఐ ల్యాండ్' లో కాటేజ్ ల నిర్మాణంతో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మల్లేశ్వరం గ్రామాన్ని తీర్చిదిద్దడంలో సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ మధుగం బాలీశ్వరమ్మ నరసింహ యాదవ్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసారు.

## రైతు భరోసా నిలిపివేయడంపై బాధితుల ఆగ్రహం

**– ఎర్రవల్లి దీక్షలు 119వ రోజుకు చేరింది**

చారకొండ,మార్చి30(మనం న్యూస్): ఎర్రవల్లి ముంపు బాధితుల రైతుల రైతు భరోసా నిలిపివేయడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా ముంపు బాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 119వ రోజుకు చేరింది.బాధితులు తమ ఊర్లు,భూములను ముమ్మాటికి వదిలబోమని,

దాదాపు 4 నెలల నుండి చేస్తున్న ఈ నిరాహార దీక్షల ఉద్యమంలో బాగంగా కలెక్టర్,ఆర్డిఓ స్థాయి అధికారులకు,ఎమ్మెల్యేకు పలుమార్లు మాకు న్యాయం జరిగే



వరకు భూములను హోల్ లో పెట్టొద్దని,భూమిపై వచ్చే పలు రకాల సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరడమైనది.కానీ మా ఆవేదనను పట్టించుకుండా నేడు'రైతు భరోసా'ను రిజర్వాయర్ లో పోయే భూములకు కట్ చేయడం అన్యాయం అని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. నాకు న్యాయం చేసే వరకు ఈ నిరాహార దీక్షలు యధావిదంగా కొనసాగుతాయని బాధ్యతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి ఎర్రవల్లి తండా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సభలకు పండగ వాతావరణం

**ఏప్రిల్ 2కు జిల్లా యంత్రాంగం సిద్ధం.**



వనపర్తి , మార్చి 30 (మనం న్యూస్ ):ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సభల ఏర్పాట్లు, నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

గ్రామ సభలు, వార్డు, మున్సిపల్ సభల్లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారమే గ్రామ సభ నోటీసులు సిద్ధం చేసి గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించడం, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించడం, గ్రామాల్లో టామ్టామ్ చేయించడం తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చు చేసిన నిధుల వివరాలను గ్రామ సభల్లో ప్రజలకు వెల్లడించాలని కలెక్టర్ సూచించారు. రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలతో కరదీపికలు తయారు చేసి సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందించాలని పేర్కొన్నారు.

గ్రామ సభలకు వచ్చే ప్రజల అర్జీల స్వీకరణ కోసం ప్రత్యేక హెల్ప్డెస్క్ ఏర్పాటు చేయాలని, సభలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా రెండు రోజుల పాటు టామ్టామ్ నిర్వహించాలని సూచించారు. టెంట్, షామియానా, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా ప్రసారం చేసే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

సభలను ఉదయం 10 గంటలకు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, నిర్వహణపై నిమిషానికో ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.ఖీమ్యా నాయక్ వివరించారు. మంగళవారం ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు ముందస్తు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ఖరారు చేయాలని సూచించారు. జెడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు ప్రత్యక్షంగా సమావేశంలో పాల్గొనగా, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



## రాములవారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సిరసనగండ్ల**

చారకొండ,మార్చి30(మనం న్యూస్): సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు తమ కోరికలు తీరాలని వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో స్వాములవారికి ముగ్గుల చెల్లించారు.కార్యక్రమంలో ప్రధాన అర్చకులు లక్ష్మణ్ శర్మ,అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలి




**ఎంపీడీవో తుమ్మలరేవత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం**

ఉప్పునుంతల మార్చ్ 30 మనం న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ (గ్రామీణ ఉపాధి హామీ పథకం) సిబ్బందితో వారాంత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధిఅధికారి తుమ్మల రేవత్ రెడ్డి అధ్యక్షతవహించగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర చర్చ జరిగింది.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 100 మందికి తగ్గకుండా కూలీలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల అమలులో పారదర్శకత పాటిస్తూ, లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం చేకూరేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలకు అర్హులైన వారు ఎక్కువగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలి అని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది మంచిఅవకాశమనిపేర్కొన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రాబోయే ఏప్రిల్ 2,న ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ గ్రామసభల్లో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను ప్రజలకువెల్లడించి, పారదర్శకతను పెంపొందించాలని తెలిపారు.ప్రజలఅభిప్రాయాలను సేకరించి, గ్రామాభివృద్ధి కోసం వాటిని అమలు చేయాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓపర్వతాలు, సూపరింటెండెంట్ వెంకటేష్, ఈసీ కుర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అల్లాజీతో పాటు ఇతర కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశం ద్వారా గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు



# డిసిసి మాజీ కార్యదర్శి రాగి వేణు మృతి

**-నివాళులర్పించిన చిన్నారెడ్డి**

వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగి వేణు సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న రాగి వేణు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అక్కడే ఉన్న వేణు సతీమణి లక్ష్మి, కుమారుడు అక్షయ్ కుమార్ ను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాగి వేణు అంకిత భావంతో పనిచేసేవారని నేడు మనల్ని వదిలి ఆయన పరలోకానికి వెళ్ళాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాగి వేణు ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, న్యాయవాది కిరణ్ కుమార్, పెండెం మన్యం యాదవ్, జానంపేట నాగరాజు, ఎంట్ల రవి యాదవ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలను వేగంగా పరిష్కరించాలి

వనపర్తి, మార్చి 30( మనం న్యూస్): ప్రజావాణి లో ప్రజల నుండీ అందె అర్జీలను వేగంగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజావాణి కార్యక్రమంలో కీలక ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్య తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ ఆ వ్యాఖ్యానంలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉంది. ఈ కార్యక్రమంలో 35 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. సంబంధిత శాఖలు వీటిని పరిశీలించి సత్వర పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలి అని పేర్కొన్నారు.

అతను అలాగే పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చూపేలా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి సూచనల ప్రకారం వారంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆట..అక్షరాల వేట

**అమ్మ ఒడి-ఆరోగ్య నిధి.**
**అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్ రషీద.**

ఊరుకొండ మార్చ్ 30 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఊర్కొండ అంగన్వాడి సెక్టార్ కేంద్రాల నెలవారీ మీటింగు సూపర్వైజర్ రషీద ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో ముచ్చటిస్తూ పిల్లల పౌష్టికాహారం,గర్భిణీ స్త్రీలకు సేవలు, వ్యాక్సినేషన్,ప్రీస్కూల్ విద్య,ఇతర కేంద్ర నిర్వహణ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారం మార్గాలను నివృత్తి ఏర్పాటు చేసుకునేదే నెల సెక్టార్ మీటింగ్ అని తెలియజేశారు.ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ, పిల్లలకు అందుతున్న ప్రీస్కూల్ విద్య,టీకాల ఆరోగ్య తనిఖీల,రిజిస్టర్లు తనిఖీ,అంగన్వాడి కేంద్రంలో ఎదురవుతున్న ఇబ్బందులు, నిత్యవసరల సరుకుల కొరత,మౌలిక సదుపాయాల గూర్చి,6సౌ,సంవత్సర పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం నెలవారి రికార్డులను సూపర్వైజర్ కు సమర్పించడం,ప్రభుత్వ కొత్త పథకాలు పోషన్ అభియాన్ వంటి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడం,ప్రతి నెల సూపర్వైజర్ ఆధ్వర్యంలో సెక్టర్ పరిధిలో అంగన్వాడి టీచర్లతో జరిగే అధికారిక సమావేశమని,ఒక నిర్దిష్ట ప్రాంతం పరిధిలో పనిచేసే అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు అందరూ నెలకు ఒకసారి సంబంధిత సూపర్వైజర్ సమక్షంలో సమావేశం అవుతారని వచ్చే నెల ప్రణాళికలను రూపొందిస్తారని,తెలియజేయడం జరిగింది.అంగన్వాడీ కార్యకర్తల పనితీరును నిరంతరం పర్యవేక్షణ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని, గర్భిణీలో పిల్లలు ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించడం ద్వారా మరణాల రేటును తగ్గించడం జరుగుతుందని, అంగన్వాడి సెక్టర్ మీటింగు కేవలం ఒక రిపోర్టింగ్ ప్రక్రియ మాత్రమే కాదు.ఇది అంగన్వాడి కేంద్రాల పనితీరును సమాజంలో గర్భిణీ స్త్రీల,బాలింతల, ఆరోగ్య పరిస్థితిని ఈ సమావేశంలో కొలమానంగా చెప్పవచ్చని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో 20 అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# జాతరలో భక్తులకు ఉచిత ఆరోగ్య సేవలు




చారకొండ,మార్చి30(మనం న్యూస్):సిరసనగండ్ల జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యం అర్థం ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు.కనుక జాతరకు వచ్చే భక్తులు మీ అత్యవసర సేవలను వినియోగించుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి నరేష్ రెడ్డి,కే అఖిల్,భక్తులు తదితరులు ఉన్నారు.

# జూపల్లిలో రేపు గొర్రెల, మేకల సంత వేలం

చారకొండ,మార్చి30(మనం న్యూస్): చారకొండ మండలం జూపల్లి గ్రామంలో గొర్రెల, మేకల సంత రేపు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సంత వేలం పాట నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ తెలిపారు.సంతా వేలం పాట సర్పంచ్ అనూష జగపతి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని,కనుక గ్రామ ప్రజలు వేలంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.



## నేడే కుడి జల విద్యుత్ ఉత్పత్తి ఆపాలని శ్రీశైలం డ్యాం ముట్టడి

**- అచ్చంపేట రైతుల భారీ ఆందోళన**

**- పాల్గొననున్న మంత్రి జూపల్లి ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి,రాజేష్ రెడ్డి**

అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్): శ్రీశైలం గుడి జల విద్యుత్ కేంద్రం వద్ద ఏపీ జెన్కో చేపడుతున్న ఎద్దుతూ ఉత్పత్తిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నేడు భారీ ఎత్తున రైతుల ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నారు అచ్చంపేట నియోజకవర్గ రైతులు మరియు ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపూడి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు శ్రీశైలం డ్యాం బ్రహ్మగిరి వద్ద ఆందోళనలో పాల్గొని రైతులకు మద్దతు తెలుపనున్నారు దీనికి గల కారణం కుడిదల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేపట్టడం వల్ల నీటిమట్టం తగ్గి ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో త్రాగునీరు మరియు సాగునీరు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని గతంలో ఏపీ జెన్కో అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ సందర్భంగా నేతలకు పిలుపునివ్వడం జరిగింది.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్- ఉప్పల వెంకటేష్**

వెల్దండ మార్చి 30 (మనం న్యూస్) వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన దొడ్డ రమేష్ ఇటీవల చెరుకూరు సమీపంలో ఉన్న హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి పై గల రోడ్డు ప్రమాదంలో మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్స్ ట్రస్ట్ చైర్మన్- ఉప్పల వెంకటేష్ మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు 3,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్, మరియు వార్డుసభ్యులు లాలయ్య, రమేష్, నాయకులు టిప్పు సుల్తాన్, మైసయ్య, భీమయ్య, జంగయ్య, నరసింహ, రాజు, శశిధర్, రామచంద్రయ్య, మహేష్, అలీలుద్దీన్,కడపశీను, సందీప్,శశికాంత్, సాయి, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వ్యక్తి మానసిక స్థితిని అస్థిరపరిచే ఒక రకమైన ఉత్ప్రేరకం

**వ్యక్తిత్వ వికాస నిపుణులు వై వెంకటేశ్వర్లు**



జడ్చర్ల, మిడ్జిల్ మార్చ్ 30( మనం ప్రతినిధి ) మాదకద్రవ్యాలు ముందుగా యువత కు విద్యార్థులకు చెడు స్నేహం అని వ్యక్తిత్వ వికాస నిపుణులు వై వెంకటేశ్వర్లు అన్నారు. పిల్లల భద్రత డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి శంకర్ యాదవ్, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా సమాజంలో పిల్లల భద్రతపై వ్యక్తిత్వ వికాస నిపుణులు వెంకటేశ్వర్లు విద్యార్థులకు యువకులకు డ్రగ్స్ పై పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ క్షణానికి ఆనందాన్ని కలిగించే విషయాలకు విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని, తాత్కాలిక ఆనందాల్లో మునిగి తేలేవారు అదే జీవితమని అనుకుంటున్నారని ఆయన అన్నారు. మొబైల్ గేమింగ్ వ్యసనంగా,అశ్లీలత కార్యక్రమాలు,ధూమపానం, మద్యపానం,తర్వాత గంజాయి, ఓపియం,కొకైన్,చివరగా సింటటిక్ డ్రగ్స్ చివరగా ఇంజెక్టబుల్ డ్రగ్స్ అలవాటు పడి చివరగా జీవచ్ఛవం ల మారి మరణించడం జరుగుతుంది ఒకసారి అలవాటు చేసుకుంటే రెండు సంవత్సరాల వ్యవధి లో జీవితం శూన్యంగా మారుతుంది,

డ్రగ్స్ 2 రకాలు అని నేచురల్ డ్రగ్స్ ఇవి మొక్కలు మరియు జంతువుల నుండి లభ్యం అవుతాయి గంజాయి,హష్ ఆయిల్,పోపీ మరియు కోకా మొక్కలు మరియు గంజాయి చాక్లెట్స్, , రెండవ రకం సింథటిక్ డ్రగ్స్ ఇవి ల్యాబ్ లో తయారు చేసిన మందులు అల్పజోలం,ఓపియం,హెరైన్,కృఉ, మార్ఫన్, పెంటెన్ల్ వంటివి , డ్రగ్స్ వివిధ రకాలుగా అనగా ముక్కుతో పీల్చడం నోటిద్వారా, ధూమపానం ద్వారా,ఇంజెక్టబుల్ గా వాడటం జరుగుతుంది.

మాదక ద్రవ్యాలు ఎక్కువగా వాటి ద్వారా వచ్చే అనర్థాలు తెలువక, తమ తోటి మిత్రుల యొక్క ఒత్తిడి మరియు ప్రోత్సాహకం ప్రేరణ వల్ల,శారీరక రిలాక్స్, శక్తివంతంగా మారుతుందని అపోహ ద్వారా, బాధలకు తీరుస్తుందని బావించి డ్రగ్స్ వాడటం జరుగుతుంది.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే నష్టం ముఖ్యంగా మెదడు, గుండె,కాలేయం,మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు దెబ్బతింటాయి,

మాదక ద్రవ్యాలు వాడకం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది,ఎవరు చెప్పిన మాట వినరు,చిరాకు మరియు మానసిక అలజడి పెరుగుతాయి,ఏకాగ్రత లోపిస్తుంది,ఆందోళన పెరుగుతుంది,అతిగా ఆలోచించడం, చివరగా దొంగతనాలకు పాల్పడడం జరుగుతుంది,



వీరు రహస్య ప్రవర్తన కలిగివుంటారు, వారియొక్క బాధ్యతలు విస్మరిస్తారు వారి బట్టలు మరియు శారీరక శుభ్రతకు పట్టించుకోరు మరియు కళ్ళు ఎరుపుగా ఉండటం, బరువు తగ్గడం,సరిగ్గా నిద్ర లేకపోవడం,చేతులకి గాయాలు,శరీరం లో వణుకు, ముక్కునుంచి రక్తం కారడం, ఎప్పుడు నాలుకతో పెదవులను తాకడం వంటి లక్షణాలు ఉంటాయి కాబట్టి వారిని గుర్తించి చికిత్స చేయాలి,

మాదక ద్రవ్యా వ్యసనం వల్ల మీ జీవితాన్ని నాశనం చేస్తుంది, ఇది మిమ్మల్ని ఈప్పుడే వారి జీవితాలను కూడా ప్రభావితం చేస్తుంది,మీరు ఈ మార్గాన్ని అనుసరించే ముందు తల్లితండ్రులను, తోబుట్టువులను,స్నేహితులకు మీ కుటుంబ సభ్యులకు కలిగే నష్టాన్ని బాధను కూడా ఆలోచించండి, డ్రగ్స్ దూరంగా ఉండడం అంటే మిమ్మలను మీరు రక్షించుకోవడమే కాదు మీ కుటుంబ సభ్యులను కూడా రక్షించుకున్నట్లే, మాదక ద్రవ్యాల లేని జీవితం ఎంతో ఆనందంగా ఉంటుంది దానికోరకు మీరు మీకు ఆసక్తి ఉన్న రంగాలపై దృష్టి పెట్టండి ఉదాహరణ కు నృత్యం, సంగీతం, సైక్లింగ్, వ్యాయామం, చెస్,స్విమ్మింగ్, రన్నింగ్ మరియు డాన్స్ యోగ వంటివి చేయడం ద్వారా మీ జీవితన్ని ఆరోగ్యంగా అందముగా ముందుకు సాగుతుంది, డ్రగ్స్ అలవాటు చేసుకున్న నేను వద్దు అనుకున్న మానేస్తాను , నేను దానికి బానిసను కాను, వంటి అపోహాలు వద్దు ఒకసారి అలవాటు చేసుకుంటే మానడం చాలా కష్టం ఒక్కసారి యువత విద్యార్థులు ఆలోచించండి దూరంగా ఉండండి.

తెలంగా రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీ లు,నగరాలు పట్టణాలు మరియు గ్రామాలలో డ్రగ్స్ ఫ్రీ మరలని తెలంగాణ డ్రగ్ రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి అని వారన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వర్ నాయుడు, ఎంఈఓ సరస్వతి వైద్య సిబ్బంది సంపత్ కుమార్ ఉప సర్పంచ్, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## రాగి వేణు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-డిసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి**



వనపర్తి మార్చి 30 (మనం ప్రతినిధి) డిసిసి మాజీ కార్యదర్శి రాగి వేణు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేనా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన రాగి వేణు సేవలు చిరస్మరణీయమని అన్నారు. వేణు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై కఠినమైన చర్యలు తీసుకుంటాం

**- అక్రమదారులకు హెచ్చరించిన అచ్చంపేట తహసిల్దార్ సైదులు**

అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట తాసిల్దార్ సైదులు రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలిస్తే డీలర్ల పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు అదేవిధంగా హాస్టల్ విద్యార్థుల కోసం కేటాయించిన 300 క్వింటాళ్ల బియ్యాన్ని కొందరు వార్డెన్లు అక్రమంగా గోదాంలో నిలువ ఉంచినట్లు గుర్తించారు. ఈ తీవ్రమైన ఉల్లంఘన పై నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు నివేదిక సమర్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై తీవ్రమైన ఘటన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# గుట్టపై ఆధ్యాత్మికతలో భక్తులు


# గుట్ట కింద మద్యం ప్రియుల విందు

**- సిరసనగండ్ల జాతరలో జోరుగా అక్రమ విక్రయాలు**

**- పట్టించుకోని అబ్కారీ శాఖ**

**- దాడులు నిర్వహించి కేసు నమోదు చేశాం**

చారకొండ,మార్చి30(మనం న్యూస్): చారకొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిరసనగండ్ల (గుట్ట) శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం జాతర బ్రహ్మోత్సవాల వేల ఆధ్యాత్మిక లో గుట్టపై భక్తులు-గుట్ట కింద మద్యం ప్రియుల విందు,అక్రమ మద్యం విక్రయాలతో జోరుగా దందా.భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని బెల్ట్ షాపుల నిర్వాహకులు,మద్యం మాఫియా విచ్చలవిడిగా అక్రమ మద్యం విక్రయాలు సాగిస్తున్నా,పర్యవేక్షించాల్సిన అబ్కారీ శాఖ అధికారులు నామమాత్రపు వారి కనుసైగలో చూసీచూడనట్లు ఉత్సవాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.




**అబ్కారీ అధికారుల తీరుపై విమర్శలు**

సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో మద్యం విక్రయాలపై ఈ నెల 28న వివిధ దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన అబ్కారీ అధికారులు కేవలం 'తూతూ మంత్రం'గా వారి కనుసెగలో దాడులు నిర్వహించి చేతులు దులుపుకున్నారు.దిన పత్రికలో ప్రచురితమైన ఫొటోలో కనిపించిన ఒక్క వ్యక్తిపై మాత్రమే కేసు నమోదు చేసి,అసలు సూత్రధారులైన వైన్స్ యజమానులను వదిలేయడంపై పలు అనుమానాలకు దారి తీస్తుంది.

**అధిక ధరలకు మద్యం**

ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే రూ.35 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ గ్రామాలలో,జాతరలో మద్యం విక్రయాలు అడ్డూ అదుపు లేకుండా సాగుతున్నాయి. నిర్ణీత ధర కంటే అధికంగా వసూలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు.తాజాగా ఓ వినియోగదారుడు రాయల్ స్టాక్ క్వార్టర్, బడ్వైజర్ టిన్ తీసుకున్నాడు.రాయల్ స్టాక్ క్వాటర్ కు రూ.220,బడ్వైజర్ టిన్ కు రూ. 190 ఏంఆర్పీ ఉండగా మొత్తం రూ.410 తీసుకోవాల్సిన వైన్స్ సిబ్బంది ఒక్కో బాటిల్ పై రూ.35 అదనంగా వసూలు చేయడం,సదరు వ్యక్తి ఫోన్ పే ద్వారా రూ.480 చెల్లించిన తర్వాత,ఎందుకు ఎక్కువ తీసుకుంటున్నారని నిలదీయడంతో మౌనం వహించిన సదరు సిబ్బంది.16 నిమిషాల తర్వాత అతనికి రూ. 70తిరిగి ఫోన్ పే చేశారు.అంటే,ప్రశ్నించిన వారికి ఒక ధర,ప్రశ్నించని



వారికి మరో ధరతో దోపిడీ కొనసాగుతుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,సిండికేట్గా మారి అక్రమాలకు పాల్పడుతున్న వైన్స్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని,జాతర పవిత్రతను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**దాడులు నిర్వహించి కేసు నమోదు చేశాం**

సిరసనగండ్ల జాతరలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతుండటంతో దాడులు నిర్వహించి ఒకరిపై కేసు నమోదు చేశాం.చారకొండ వైన్స్ లో ఎమ్మార్పీ కంటే అధికంగా మద్యం అమ్మితే పరిశీలించి చర్యలు తీసుకుంటామని అబ్కారీ ఎస్సై వివేక్ తెలిపారు.

---

# సబ్సిడీపై ఉపాధి అవకాశాలు

**ఏప్రిల్ 8 లోగా దరఖాస్తులు ఆహ్వానం**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్, 30మార్చి, (మనం ప్రతినిధి ): జిల్లా లోని షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మహబూబ్ నగర్ జిల్లా ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26' క్రింద రూ.1.00 లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు (90% సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు (70% సబ్సిడీ) మరియు రూ.3.00 నుండి రూ.7.00 లక్షల (రూ.5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ, పశు సంవర్ధక యూనిట్లకై ఆన్లైన్ పోర్టల్ లో జ్టిఇటు//ౌజౌఘుర్ఘుటు్భరీ.ఛిఖజజౌరి.జీ్ఛ ద్వారా ఏప్రిల్ 8 వ తేదీ లోగా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ చైర్మన్,

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఒక ప్రకటన లో తెలిపారు. టూ వీలర్,ఆటో రిక్షాల యూనిట్లకు



అభ్యర్థుల వయస్సు 21-50 సం,,లు కలిగి ఉండాలని,ఉపాధి హామీ పథకాలకు,భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాలు,21-60 సం,,లు కల అభ్యర్థులు కలిగి ఉండాలని,పశు సంవర్ధక యూనిట్లకు భూమి కలిగి ఉండాలని తెలిపారు.

అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ/ మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదని,

మీ-సేవ నుండి పొందిన కులం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఎఫ్ సీ్స కార్డు ), డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన (బీపీల్ ) కల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగలరని ఆమె ఈ ప్రకటన లో తెలిపారు

ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత పత్రాలు ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, మహబూబ్ నగర్ జిల్లా, రూమ్ నెం.105, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు నందు (2) జిరాక్స్ కాపీలు సమర్పించగలరని, ఇతర వివరములకు 9849905996 నందు సంప్రదించవలసినదిగా కలెక్టర్ ఈ ప్రకటన లో పేర్కొన్నారు

---



# ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ. 25ను సవరించాలి

**- ఉపాధ్యాయుల సర్దుబాటు బదిలీలు వెంటనే చేపట్టాలి...**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో):

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం మురళి పదవీ విరమణ కార్యక్రమం వెలమ సంఘం ఫంక్షన్ హాల్ లో సోమవారం జిల్లా శాఖ అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.టి.యు. రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్ హాజరై మాట్లాడుతూ... మురళి విద్యారంగానికి, సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. సంఘం చేసిన పోరాటాలని కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ సకాలంలో అందించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నెలకి రూ. 5వేల కోట్లు కేటాయించాలని అయన కోరారు. జీవో నెంబర్ 25 ని వెంటనే సవరించి ఉపాధ్యాయుల రేషనలైజేషన్, బదిలీలు చేపట్టాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ ను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి గజేందర్, పూర్వ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు కరుణాకర్ రెడ్డి, పోల్ రెడ్డి, రమేశ్ పూర్వ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, సంఘ ప్రతినిధులు పోకల సతీష్, మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, నరసింహ, ప్రభాకర్, సత్యనారాయణ, ఈశ్వర్, రమేష్, రఘురాం రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సురేష్, సుజాత, దుర్గా, వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, హరి ప్రసాద్, మహబూబ్ నగర్ బాధ్యులు నరసింహ గౌడ్, గద్వాల బాధ్యులు లక్ష్మణ్ వివిధ సంఘాల బాధ్యులు రాజారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, ధర్మరాజు, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నాం

**సర్పంచ్-మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



వెల్దండ మార్చి 30 (మనం న్యూస్ ) ప్రజా ప్రభుత్వం లోనే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని అదేవిధం గా ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మండల కేంద్రంలోని మోత్కు పార్వతమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ రమేష్, నాయకులు కొయ్యల పుల్లయ్య, తుంగ శ్రీను , క్యాసరపు మల్లేష్, ఉడుత వెంకయ్య,జంగిలి ఆనంద్ , ఉడుత పరమేష్, డేవిడ్, మట్ట మల్లేష్ ,రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సత్యసాయి చలివేంద్రం ప్రారంభం

**– సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బాలరాజ్..**





ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గత 38 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల దాహార్తి తీర్చుటకు వేసవి కాలంలో ప్రతి ఏటా సత్యసాయి చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బాలరాజు అన్నారు. సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ ,ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్యలు కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో సత్యసాయి సంస్థలు ముందుంటాయని వారి సేవలను ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడడం హర్షించదగ విషయమని అన్నారు. డిపో మేనేజర్ యాదయ్య మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి ప్రయాణిస్తున్న భక్తులకు వేసవిలో చలివేంద్రం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో శుభ పరిణామని కొనియాడారు. సత్యసాయి సేవలు ప్రయాణికులు ఉపయోగకరమని అన్నారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బాలరాజ్ మాట్లాడుతూ... పట్టణంలోని తొమ్మిది జోన్ల సత్యసాయి భక్తులచే సోమవారం నుండి జూన్ నెల వరకు ప్రతిరోజు మట్టి కుండలలో ఉంచిన చల్లని మినరల్ శుద్ధి నీటిని ఉదయం నుండి సాయంత్రం వరకు చలివేంద్రంలో సాయి భక్తులచే ప్రయాణికులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు హకిం విశ్వ ప్రసాద్, ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, పట్టణంలోని సత్యసాయి తొమ్మిది జోన్ల బాధ్యులు, సత్యసాయి యువత, మహిళ, భజన మండలి కన్వీనర్లు, బాల వికాస్ గురువులు సత్యసాయి భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారవత్రిక విశ్వవిద్యాలయం జాబ్ అచీవర్ ప్రోగ్రాం కరపత్రిక విడుదల

అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కొండనాగుల 143 స్టడీ సెంటర్ లో వర్సిటీ విద్యార్థులకు సోమవారం శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ అచీవర్ ప్రోగ్రాం కి సంబంధించిన కర పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి విడుదల చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ అవకాశం నిమిత్తం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ టీసీఎస్ అయాన్ కార్యక్రమం చేపట్టిందని విద్యార్థులకు వీ-హబ్ తో వ్యాపారులుగా ఎదగడానికి స్టార్టప్ ఇండియా, రిటైలర్స్, నిపుణ ఫెలోషిప్ పథకం, ఇండస్ట్రీ స్కిల్స్, సమతా ఫ్రిషిప్స్ పేరిట ఆదివాసీ యువత, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులకు చేపట్టే అనేక రకాల అవకాశాలను యూనివర్సిటీ కలిగించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, కౌన్సిలర్లు. అంబేద్కర్ వర్సిటీ ఫ్యాకల్టీ మెంబర్ జూనియర్ అసిస్టెంట్ మూడవత్ ప్రేమ్ నాయక్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**– వ్య కా స.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు**

చారకొండ,మార్చి(మనం న్యూస్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు.సోమవారం జూపల్లి గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ కార్మిక సంఘం3వ జిల్లా మహాసభలు నిర్వహించారు.మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు హాజరై మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతూ సంపాదన సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని అన్నారు.6 గ్యారెంటీలు అని ఆర్భాటంగా ప్రచారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం తీర చూస్తే ఇచ్చిన గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు చేయడం



లేదన్నారు.భూమి లేని పేదలకు ఏడాదికి 12 వేలు ఇస్తామని చెప్పిన ఇప్పటి వరకు ఆఊసే ఎత్తడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పేదల పొట్టగొట్టడానికి తీసుకొచ్చిన వీబీజీఆర్ఎఎంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించాలని అన్నారు.మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ పేదలకు,వ్యవసాయ కార్మికులకు రెండు పూటలా బువ్వ పెడుతూ ఆర్థికంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు.వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో వ్య కా సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలువ్యకాసం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,నరసింహ,నేతలు బాలస్వామి,మల్లేశ్,సైదులు,నాగరాజు,శివ,భాస్కర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు సంరక్షకత్వ ధృవీకరణకు జిల్లా కమిటీ ఏర్పాటు




వనపర్తి, మార్చి 30 (మనం న్యూస్ ): మానసిక, బహుళ వైకల్యం, బుద్ధి మాంద్యం కలిగిన దివ్యాంగుల సంరక్షణకు కీలక నిర్ణయం తీసుకుంటూ వనపర్తి జిల్లాలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.


సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో కమిటీని ప్రకటించారు. జాతీయ ట్రస్టు చట్టం-1999 ప్రకారం ఈ కమిటీ ద్వారా దివ్యాంగుల తల్లిదండ్రులు, సంరక్షకులకు సంరక్షకత్వ ధృవీకరణ పత్రాలు జారీ చేసే విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించారు.

బుద్ధి మాంద్యం, బహుళ వైకల్యం ఉన్న పలువురు దివ్యాంగులు 18 సంవత్సరాలు దాటిన తరువాత స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే స్థితిలో ఉండరని తెలిపారు. అలాంటి సందర్భాల్లో వారి బ్యాంకు లావాదేవీలు, న్యాయపరమైన వ్యవహారాల్లో తల్లిదండ్రులు లేదా సంరక్షకుల జోక్యం అవసరమవుతుందని చెప్పారు. అయితే చట్టపరంగా 18 సంవత్సరాలు పూర్తైన తరువాత తల్లిదండ్రుల అధికారాలు స్వయంగా చెల్లవని, అందుకే సంరక్షకత్వ ధృవీకరణ పత్రం అవసరమని వివరించారు.

ఈ ధృవీకరణ పత్రం కోసం తల్లిదండ్రులు, సంరక్షకులు జిల్లా కమిటీకి దరఖాస్తు చేసుకుంటే, అన్ని అంశాలను పరిశీలించి ధృవీకరణ పత్రం జారీ చేస్తారని తెలిపారు. ధృవీకరణ పొందిన వారికే సంబంధిత దివ్యాంగుల తరఫున నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుందని స్పష్టం చేశారు.

ఇప్పటివరకు జిల్లాలో మూడు దరఖాస్తులు అందాయని, వాటిని కమిటీ సమగ్రంగా పరిశీలించి త్వరలో ధృవీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు చెప్పారు.


కమిటీ నిర్మాణం ఇలా ఉంది: జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మెంబర్ కన్వీనర్గా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, దివ్యాంగురాలు ఎ.లక్ష్మీబాయి, బ్రహ్మ ఇన్స్టిట్యూట్ ఫర్ మెంటల్లీ హ్యాండిక్యాప్ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ గన్నోజి సభ్యులుగా నియమితులయ్యారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలపాటు సేవలు అందించనుంది.



## రెవెన్యూ అధికారుల తప్పిదంతో పేద కుటుంబ రేషన్ కార్డు కట్టు

**– ఆరో తరగతి విద్యార్థికి ఆర్టీసీలో ఉద్యోగం అని నమోదు చేసిన రవిని అధికారులు**

అచ్చంపేట మార్చి 30(మనం న్యూస్): రెవెన్యూ అధికారుల అనాలోచిత నిర్ణయం ఒక పేద కుటుంబాన్ని పస్తులు పెట్టే పరిస్థితికి తీసుకొచ్చింది. ఆరవ తరగతి చదువుతున్న ఒక చిన్నారికి టీజీ ఆర్టీసీలో ఉద్యోగం ఉందని సాకు చూపుతూ ఐదుగురు సభ్యులున్న ఒక కుటుంబానికి రేషన్ కార్డును రద్దు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో పట్టణానికి చెందిన బోడ్డుపల్లి మల్లేష్ కుటుంబం ప్రతి నెలా మాదిరిగానే రేషన్ షాపునకు వెళ్లగా, వారి కార్డు రద్దు అయినట్లు తెలిసింది. మీసేవలో విచారించగా, వారి కుమార్తెకు ఆర్టీసీలో ఉద్యోగం ఉన్నట్లు రికార్డుల్లో నమోదైందని తేలింది. వాస్తవంగా సదరు విద్యార్థిని ప్రస్తుతం పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతోంది. డేటా నమోదులో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అర్హులైన పేద కుటుంబానికి అందాల్సిన బియ్యం కట్ అయ్యాయి. ఈ విషయంపై ఆర్టీసీ డీఎం మురళీదుర్గా ప్రసాద్ను వివరణ కోరగా, సదరు పేరు గల వారు తమ డిపోలో ఉద్యోగిగా పనిచేయడం లేదని స్పష్టం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, డేటాలోని లోపాలను సరిచేసి తమ రేషన్ కార్డును పునరుద్ధరించాలని బాధితులు వేడుకుంటున్నారు.



# గాలి కుంటు వ్యాధి శాశ్వత నిర్మూలనకు రైతులు సహకరించాలి

**- టీకా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- అసిస్టెంట్ డైరెక్టర్ డా.హరికృష్ణ**



ఉప్పునుంతల మార్చ్ 30 మనం న్యూస్: పాడి పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు పాడి రైతులందరూ సహకరించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ హరికృష్ణ అన్నారు సోమవారం మండలంలోని పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాడి పశువుల గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి ఆయన హాజరై పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మార్చ్ 10 నుంచి ఏప్రిల్ 9 వరకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు ఇందులో భాగంగా, సోమవారం గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి శ్రీదేవి చేతులమీదుగా పాడి పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు

అనంతరం డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ రైతులు తమ పాడి పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. గాలికుంటు వ్యాధి నివారణతో పాడి పరిశ్రమకు మరింత బలం చేకూరుతుందని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు గాలి కుంటు వ్యాధి శాశ్వత నిర్మూలనకు రైతులందరూ సహకరించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న టీకా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పాడిపశువుకు టీకా రైతు ఆదాయానికి భరోసాని అన్నారు ఈసందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శిర్షవాలి, పశువైద్యులు డా.వి.బుచ్చమ్మ, డా. జి. ప్రవీణ్, పశువైద్య సిబ్బంది శ్రీను, శ్రీను మిరాజ్తో పాటు గ్రామ రైతులునరసింహ, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున స్పందించి తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు.

అధికారుల వివరాల ప్రకారం, నేడు వెల్ టూర్ గ్రామంలో కూడా టీకా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ముందుగానే తమ పశువులను సిద్ధం చేసుకోవాలని సూచించా రుఈ టీకా కార్యక్రమం ద్వారా గాలి కుంటు వ్యాధి నియంత్రణ సాధ్యమై పాడి పరిశ్రమకు మరింత బలంచేకూరుతుందని అధికారులు తెలిపారు.



# రేవల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**కుల వివక్ష నిర్మూలనకు బలమైన పిలుపు**

**రేవల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం - కుల వివక్ష నిర్మూలనకు పిలుపు**

రేవల్లి మార్చి 30 మనం న్యూస్ : రేవల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తప్ప రాజయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.ఓ సరస్వతి, ఎస్.ఐ రజిత హాజరయ్యారు.

ఈ సందర్భంగా పౌర హక్కుల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన



కల్పించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై కుల వివక్షత చూపకూడదని, గ్రామాల్లో కొనసాగుతున్న రెండు గ్లాస్ల పద్ధతి వంటి అన్యాయ ఆచారాలను పూర్తిగా నిర్మూలించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు సమానత్వ భావనతో జీవించాలని, సమాజంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవలను అందరూ సమానంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రతినెలా ఒక గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ నెల రేవల్లి గ్రామంలో నిర్వహించామని ఎం.ఆర్.ఓ సరస్వతి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసేలా అర్థవంతంగా జరిగింది.

# పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో జ్యోతినాయక్ తండా గ్రామంలో ఉచిత గాలి కుంటు నివారణ టీకాలు



అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా పదర మండలం జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీ లో సోమవారము రోజున పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా జ్యోతి నాయక్ తండా సర్పంచ్ కృష్ణవేణి సాయిబాబు మాట్లాడుతూ.. జ్యోతి నాయక్ తండ గ్రామంలో ఉన్నటువంటి పాడి పశువులు మరియు పాడి రైతులు తమ యొక్క పశువులను గాలికుంటు నివారణ టీకను వేయించుకొని ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా కాపాడుకోవలసిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా పశువర్ధక శాఖ వైద్యులు చెప్పిన సూచనలను పాటించి పాడి పశువులను అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాల్సిందిగా తెలియజేశారు దానితోపాటే ఈ టీకా వేయించుకునే రైతులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తో పశువర్ధక శాఖలో మీ యొక్క వివరాలను నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రిటైర్మెంట్ ఉద్యోగికి మళ్లీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం ఏంటి....?


**- అధికారుల అండదండలతో ఔట్సోర్సింగ్ ఉద్యోగం కట్టబెడతారా....!**

**- అచ్చంపేట నియోజకవర్గంలో నిరుద్యోగులు ఎంతో మంది ఉన్నారు.....**

**- నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించండి...**

**- లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఓ వ్యక్తి...?**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో):: డిగ్రీలు, పిజీలు, పిహెచ్డీలు ఇలా ఎన్నో ఉన్నత విద్య అభ్యసించి నేడు చిన్న ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉద్యోగ ఉండి ప్రభుత్వం కెళ్ళి రిటైర్డ్ పెన్షన్ అందుకుంటున్న వ్యక్తికి మరో ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడంపై నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి స్వయంగా లిక్తపూర్వకంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగ పదవీ విరమణ పొందిన షకీల్ అహ్మద్ కు మళ్లీ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం పట్ల ఓ వ్యక్తి ఆరా తీసి పెన్షన్ తీసుకుంటున్న ఉద్యోగికి ఎలా మళ్లీ అవకాశం కల్పించారని ఆవేదనతో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. షకీల్ అహ్మద్ కు అధికారుల అండదండలు వుండడంతో అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో భాజప్తుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తుండడం వెనక మతలాపు ఏంటని పలువురు నిరుద్యోగ యువత నియోజకవర్గంలో కోడై కూస్తుంది. షకీల్ అహ్మద్ కు రిటైర్మెంట్ అనంతరం రూ. 45 వేలు తీసుకుంటున్నారు. అలాంటి వ్యక్తికి



మళ్లీ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం ఏంటని పలువురు నిరుద్యోగ యువత ప్రశ్నిస్తుంది. ఏదైనా చిన్న ఉద్యోగం వస్తే చాలు అన్న ఆశతో నిరుద్యోగ యువత ఎదురుచూస్తుంటే...! అందర్నీ పక్కకు పెట్టి రిటైర్మెంట్ అయిన ఉద్యోగి మళ్లీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఎలా ఇచ్చారని పలువురు మండిపడుతున్నారు. నియోజకవర్గంలో ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షకీల్ అహ్మద్ పై తన ఫోన్ నెంబర్ 6302385477 రాసి ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. రిటైర్మెంట్ ఉద్యోగి అయిన షకీల్ అహ్మద్ కు ఎవరెవ్వరి అండదండలు ఉన్నాయో పూర్తిస్థాయిలో వెలుగులోకి రానున్నాయి. తక్షణమే రిటైర్మెంట్ ఉద్యోగిని ఔట్సోర్సింగ్ ఉద్యోగం నుండి తీసివేయాలని ఓ వ్యక్తి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.



## రేవల్లిలో కాంగ్రెస్ కదలికలు వివిధ సెల్లకు కొత్త నాయకత్వం

**రేవల్లిలో కాంగ్రెస్ పార్టీ సమావేశం - వివిధ సెల్ అధ్యక్షుల నియామకం**



రేవల్లి, మార్చి 30 మనం న్యూస్ : వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ టపా రాజయ్య నివాసం వద్ద జరిగింది. గోపాల్పేట్-రేవల్లి మండల ఇంచార్జ్ ఐటిక్యాల సత్య రెడ్డి, ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యసిల్లారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, జిల్లా సెక్రటరీ వాడల పర్వతాలు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రేవల్లి మండలానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్లకు అధ్యక్షులను నియమించారు. పార్టీ బలోపేతానికి ఈ నియామకాలు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, నాగపూర్ సర్పంచ్ లోడే శ్రీశైలం, కేశంపేట్ సర్పంచ్ సురేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పెద్ద చింతరేవుల ఆంజనేయ దేవాలయ హుండీ లెక్కింపు

**10 లక్షల 73 వేల 245 రూపాయల ఆదాయం...**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి కవిత తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో భీంపురం గ్రామ సర్పంచ్ రఘు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, ధరూర్ పోలీస్ సమక్షంలో భక్తులు భక్తిశ్రద్ధలతో హుండీ లెక్కించారు. రూ. 9,65,470 నగదు, రూ. 1,07,775 చిల్లర నాణేల రూపంలో స్వామివారి హుండీ ఆదాయం వచ్చినట్లు కమిటీని నిర్వాహకులు తెలిపారు. హుండీ లెక్కింపులో బంగారు, వెండి వస్తువులు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గిరి రావు, ఆలయ అర్చకులు భీమ్ సేన చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల భవిష్యత్తుకు భరోసా

## - రేవల్లిలో హెచ్పీవీ టీకా కార్యక్రమం

**రేవల్లిలో హెచ్పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం - గర్భాశయ క్యాన్సర్ నివారణకు కీలక ముందడుగు**



రేవల్లి, మార్చి 30 మనం న్యూస్ : వనపర్తి జిల్లా రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బాలికలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ తప్ప రాజయ్య రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డీఎంహెచ్ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి హాజరై మార్గదర్శనం చేయగా, డీ.ఐ.వో డాక్టర్ పరిమళ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో సాధారణంగా కనిపించే కానీ అత్యంత ప్రమాదకరమైన వ్యాధులలో ఒకటని తెలిపారు. ఈ వ్యాధికి ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్పివ్) నుంచి రక్షణ కల్పించేందుకు ఈ టీకా ఎంతో ప్రభావవంతమని చెప్పారు. ముఖ్యంగా 14 నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఈ టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.

తొలిరోజున కస్తూర్బా బాలికల పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థినులకు టీకాలు అందజేశారు. టీకా తీసుకున్న బాలికలకు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, సమయానికి టీకా తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక రక్షణ పొందవచ్చని వివరించారు. హెచ్పీవీ టీకా ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తోందని, ఇది సురక్షితమైనది, ప్రభావవంతమైనదిగా వైద్య పరిశోధనలు నిరూపించాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.





## కల్వర్టు నిర్మాణ పనులు నిర్లక్ష్యం ప్రమాద హెచ్చరిక లేక వరస ప్రమాదాలు



అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై నక్కమర్రి వాగు వద్ద చెదురు బావి తండా సమీపంలో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే రెండు ప్రమాదాలు చోటుచేసుకోగా, ఆదివారం రాత్రి మరో ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండెమోని బచ్చలయ్య తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుండి బొమ్మనపల్లి వైపు వెళ్తుండగా, రహదారి సరిగా ఉందని భావించి ముందుకు సాగారు. అయితే కల్వర్టు కోసం తవ్విన గుంతను గమనించకపోవడంతో వాహనం అందులో పడిపోయింది. ఈ ప్రమాదంలో అతని భార్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న బిసిఎఫ్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ నారమోని నరేష్ యాదవ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. గాయపడిన వారిని తక్షణమే ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ కాంట్రాక్టర్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడం పట్ల మండిపడుతున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చెయ్యని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కల్వర్టు నిర్మాణ ప్రదేశంలో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు నెలరోజుల ఉచిత ఇంటర్న్షిప్

**ప్రిన్సిపల్ డాక్టర్ గీతాంజలి....**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాంజలి తెలిపారు. విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ సామర్థ్యాలు, వ్యక్తిత్వ వికాసంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశమన్నరు. ఈ ఇంటర్న్షిప్లో కమ్యూనికేషన్ స్కిల్స్, కృత్రిమ మేధస్సు (ఏ.ఐ) సహాయంతో ఎమ్మెస్ ఆఫీస్ బేసిక్స్, వ్యక్తిత్వ వికాసం, అలాగే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు, సాహిత్యంపై శిక్షణ అందించబడుతుందన్నారు. ఇంటర్మీడియట్ తాజాగా లేదా గత సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి అర్హులని తెలిపారు. శిక్షణా కార్యక్రమం ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నాగర్కర్నూల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆరట్స్ కామర్స్), శ్రీపురం రోడ్లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు సిద్ధమవడంతో పాటు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని ప్రిన్సిపాల్ గీతాంజలి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6302057411, 81792 26268 నంబర్ లను సంప్రదించాలని తెలిపారు.



# మోదుగుంట చెరువు భూములను కాపాడాలి

**జిల్లా కలెక్టర్ కు పిర్యాదు**

మహబూబ్ నగర్, 30మార్చి, (మనం ప్రతినిధి ) : మహబూబ్నగర్ పట్టణంలోని ఏనుగొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మోదుగుంట చెరువు భూములపై భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయనీ జాతీయ బిసి మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి పురుషోత్తం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ లు సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా కు మెమోరాండం సమర్పించారు. చెరువు శిఖం, ఎఫ్ఎల్ పరిధిలోని భూములను రియాల్టర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు  పేర్కొన్నారు.ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ చెరువుకు సంబంధించిన సర్వే నంబర్ 294, 292, 296, 298, 2975 40.2 ఎన్టీఎల్ పరిధిలో ఉండాల్సి ఉంది. అయితే, గతంలో పంచాయతీరాజ్ శాఖ నుంచి నీటిపారుదల శాఖకు బదిలీ సమయంలో రికార్డులు తారుమారైనట్లు, అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు పట్టాదారులు కోర్టులను ఆశ్రయించి తమకు అనుకూలంగా తీర్పులు పొందినట్లు తెలుస్తోందనీ ప్రస్తుతం చెరువు విస్తీర్ణం కేవలం ఐదు ఎకరాలకే పరిమితమైందని



పేర్కొంటూ మిగిలిన భూములను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.చెరువు మధ్యలో రహదారి కోసం మట్టి నింపడంతో అది రెండు భాగాలుగా విడిపోయిందని  అలాగే, చెరువు శిఖం ప్రాంతంలోనే గతంలో జేజేఆర్ గార్డెన్ పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేశారని ప్రస్తుతం అందులోనే షాపింగ్ మాల్ నిర్మిస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుతం జోన్లో కూడా జరిగిందని, కొత్త నిర్మాణాలు, కొనసాగుతున్నాయని పూర్తి సమాచారం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శిఖం భూములు, బఫర్ జోన్లో నిర్మాణాలు నిషేధమైనప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్ కుష్బూ గుప్తా కూ వివరించారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొందరు ప్రభావశీలులు రాజకీయ ఆశ్రయంతో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించి పట్టాలు పొందుతున్నారని వెంటనే జరుగుతున్న అక్రమ నిర్మాణాలలో ఆపివేసి నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని ఆయన కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, చెరువు భూములను రక్షించాలని ఆయన కోరారు ఇందుకు కలెక్టర్ స్పందించి వెంటనే ఇరిగేషన్ అధికారులను కంప్లీట్ రిపోర్ట్ తనకు అందజేయాలని ఆదేశించారు.

## నేడే మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు



అచ్చంపేట మార్చి 30 (మనం న్యూస్):  నాగర్ కర్నూలు జిల్లా పదర మండలంలోని నల్లమల్ల దట్టమైన అడవి ప్రాంతంలో మద్దిమడుగు గ్రామం లో  వెలిసినటువంటి శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానమునందు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు అటహాసంగా జరగనున్నాయి ఈ జయంతి ఉత్సాహాలు  నేటి నుంచి 2 ఏప్రిల్ 2026 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ రాములు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నరసింహులు తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా 31 మార్చి 2026 మంగళవారం రోజున శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం మరియు అదేవిధంగా 01ఏప్రిల్ 2026 బుధవారం రోజున సీతారాముల వారి కల్యాణోత్సవం నిర్వహించబడును అదేవిధంగా 31 మార్చి 2026 నుండి 2 ఏప్రిల్ 2026 వరకు రుద్రయాగము మహోత్సవాలు మరియు రెండు ఏప్రిల్ 2026 గురువారం రోజున హనుమాన్ గాయత్రి మహోత్సవము జరుగునని ఈ సంద ర్భంగా తెలియజేయడం జరిగింది.





## సోమవారం ప్రజావాణికి 41 దరఖాస్తుల స్వీకరణ

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....**



ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని  నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జీవి శ్యాంప్రసాద్ లాల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 41 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే  పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.  ప్రజావాణి నుంచి వచ్చిన వాటిని, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను  కలెక్టర్ ఆదేశించారు.  ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## నర్సింగ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సూపర్టెండ్, హెడ్ నర్స్కు ఘన సన్మానం

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 30 (మనం బ్యూరో): ఇటీవల దేశవ్యాప్తంగా నవజాత శిశు ఆరోగ్య సేవలు అందించడంలో ఎంపికైన 8మంది ప్రముఖ పిడియాట్రిక్ విభాగంలో నియోకన్ ఫెలోషిప్ 44 వార్షికోత్సవం సందర్భంగా కలకత్తాలో జరిగిన జాతీయ సదస్సులో అవార్డు పొందిన నాగర్ కర్నూలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తోట ఉషారాణి, ఇటీవల పదోన్నతి పొందిన కృష్ణవేణికి జిల్లా నర్సింగ్ ఆఫీసర్ ల ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ విభాగాధిపతి డాక్టర్ రఘు, ఆర్.ఎం.ఓ డాక్టర్ రోహిత్, నర్సింగ్ సూపర్డెంట్లు మంజుల, పెర్సీ సుమన్, హెడ్ నర్సులు అమృత, పద్మ, నర్సింగ్ ఆఫీసర్ల జిల్లా అధ్యక్షులు జానకి దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్, నర్సింగ్ అధికారులు సరస్వతి, అనురాధ, సునీత, కేశవ్, అంజి, సునీత ఇతర నర్సింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు

**- బాధితురాలికి న్యాయం, పోలీసుల కృషికి ఎస్పీ ప్రశంసలు**

మహబూబ్ నగర్, 3మార్చి, (మనం ప్రతినిధి): మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో సోమవారం  న్యాయస్థానం తుదితీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధించగా, ఇతర ఇద్దరు నిందితులకు కూడా కఠిన కారాగార శిక్షలు విధించబడినవి. అదేవిధంగా బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం మంజూరు చేయబడింది.ఈ కేసును మహబూబ్నగర్ పోక్సో ప్రత్యేక కోర్టు జడ్జి  తమన్ రాజరాజేశ్వరి  విచారించి శిక్షను ఖరారు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ  డి.జానకి ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులందరినీ పేరుపేరునా అభినందించారు.ప్రాథమిక దర్యాప్తు నిర్వహించిన సిఐ వీరస్వామి, ప్రస్తుతం జడ్చర్ల ఎస్హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్, అలాగే కోర్టు లైజన్ అధికారులు ఏఎస్ఐ బాలకృష్ణ, పీసీ శంకర్, పీసీ రహీమ్, పీసీ కృష్ణయ్య, సీడీవో హెచ్సీ రాములు మరియు సమన్లు అందజేసిన పీసీ ఏ. యాదయ్య లని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కేసులో పోలీసుల సమన్వయంతో సమర్థవంతమైన దర్యాప్తు, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాధారాల సమర్పణ వల్ల నిందితులకు కఠిన శిక్ష పడిందని ఎస్పీ తెలిపారు.పిల్లల భద్రతపై పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

